

మన జన ప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 255 | పేజీలు : 8 | వెల : రూ.2/- | శుక్రవారం 09 అక్టోబర్ 2026 | వైయస్ఆర్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

గోదావరి జలాలతో దక్షిణాది సస్యశ్యామలం

- గోదావరి-కావేరి లింక్‌పై కీలక ప్రతిపాదనలు!
- ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ..
- ప్రాజెక్టులకు సహాయం అందించాలని విజ్ఞప్తి
- రాష్ట్ర అభివృద్ధిపై ప్రధానితో కీలక చర్చలు
- పోలవరం, గోదావరి పుష్కరాలపై చర్చ
- ఎల్‌నినో ప్రభావాన్ని వివరించిన సీఎం
- నదుల అనుసంధానంపై ప్రతిపాదనలు
- పోర్టుల అభివృద్ధికి 20 వేల ఎకరాలివ్వండి
- 20,378 ఎకరాల భూములు కేటాయించాలి
- పంటల ఎగుమతులకు సహకరించాలి
- కేంద్రానికి సిఎం చంద్రబాబు పలు విజ్ఞప్తులు



న్యూఢిల్లీ,మన జనప్రగతి అక్టోబర్ 08: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా గోదావరికావేరి నదుల అనుసంధానం, పోలవరం ప్రాజెక్టు, గోదావరి పుష్కరాలు, రాష్ట్రంలో చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర సహకారం వంటి అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. **గోదావరికావేరి అనుసంధానంతో ప్రయోజనాలు** గోదావరికావేరి నదుల అనుసం ధానం జరిగితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నీటి ప్రయోజనాలు కలుగుతాయని చంద్రబాబు వివరించారు. దేశంలో రహదారులు, మిగతా2లో...

మారుమూల పల్లెలకూ బ్యాంకులు, ఆసుపత్రులు

- టెలికాం రంగంలో సరికొత్త విప్లవం తెచ్చాం
- 'డిజిటల్ ఇండియా'తో టెక్నాలజీ అందుబాటులోకి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన మోదీ



న్యూఢిల్లీ,మన జనప్రగతి అక్టోబర్ 08: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న 10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ భారత టెలికాం, డిజిటల్ రంగాల ప్రగతిని సమగ్రంగా వివరించారు. కరోనా సంక్షోభ సమయంలోనూ వెనకడుగు వేయకుండా టెలికాం సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు బలంగా తీసుకెళ్లామని చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ ఆధారంగానే పల్లెల్లో ఉండే ప్రజల ముంగిటకు బ్యాంకింగ్, వైద్యం సహా కీలకమైన ప్రభుత్వ సేవలను చేర్చడం సాధ్యమైందని స్పష్టం చేశారు. విప్లవాత్మక టెలికాం సంస్కరణల ద్వారా దేశంలో పారదర్శక పాలనను మరింత బలోపేతం చేశామని, పేదలకు అందాల్సిన సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనం పక్కదారి పట్టకుండా కాపాడగలిగామని తెలిపారు. వ్యవస్థల్లో తీసుకొచ్చిన ఈ మార్పులను ఎవరు వ్యతిరేకించినా సంస్కరణల ప్రయాణం ఆగబోదని స్పష్టం మిగతా2లో...



బీసీలే మా వెన్నెముక..

- బీసీ రిజర్వేషన్లలో రాజీ లేదు
- 34 శాతంకు కట్టుబడి ఉన్నాం
- మంత్రి నారా లోకేశ్ వెల్లడి

వ్యాపారులకు భారీ ఊరట..

- పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు
- ప్రాసిక్యూషన్ పరిమితి రూ. 5 కోట్లకు పెంపు
- ఇ-కామర్స్ వ్యాపారులకు జరిమానా తగ్గింపు
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పై అధ్యయనానికి కమిటీ
- జీఎస్టీ నిభంధనల్లో సంచలన మార్పులు
- జీఎస్టీ రేట్లలో ఊరట.. ఈసారి లేని మార్పులు
- 57వ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!




న్యూఢిల్లీ,మన జనప్రగతి అక్టోబర్ 08: జీఎస్టీ కౌన్సిల్ గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఈ కౌన్సిల్ ఒక కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, జీఎస్టీ కింద ఎటువంటి అరెస్టులు జరగవు. జీఎస్టీ కింద అరెస్టు చేసే అధికారాన్ని కౌన్సిల్ పూర్తిగా తొలగించింది. అలాగే, ప్రాసిక్యూషన్ పరిమితిని రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచింది. జీఎస్టీ విధానంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఢిల్లీలోని భారత్ మండపంలో గురువారం జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన అమలు, మిగతా2లో...

'బిల్డ్ ఏపీ' మా నినాదం

- ఒప్పందాలను వాస్తవ పెట్టుబడులుగా మారుస్తాం
- 22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగాం
- దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలకు ముందుకు
- పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో అనుమతులు
- వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో సిఎం చంద్రబాబు



న్యూఢిల్లీ,మన జనప్రగతి అక్టోబర్ 08: 'బిల్డ్ ఏపీ' నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, మిగతా2లో...



సుప్రీంతీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు

- ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెల్లడి

సుప్రీంకోర్టు సడలింపులతోనే నేరాలు పెరుగుతున్నాయి



సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలి
- రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు



న్యూఢిల్లీ,మన జనప్రగతి అక్టోబర్ 08: స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్?కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళులర్పించారు. దిల్లీలో శుక్రవారం మిగతా2లో...

గోదావరి జలాలతో దక్షిణాది సస్యశ్యామలం

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ గ్రిడ్ తరహాలో నదుల అనుసంధానంతో జల గ్రిడ్ ఏర్పాటుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన తాజా నివేదికను కూడా ప్రధానికి అందజేశారు.**గోదావరి పుష్కరాలకు కేంద్ర సాయం** 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. దేశ, విదేశాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ప్రధానికి వివరించారు.**వర్షాభావ పరిస్థితులపై చర్చ** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. వర్షాభావ పరిస్థితుల ప్రభావం వ్యవసాయ రంగంపై పడకుండా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రైతులకు అవసరమైన సహాయం అందించడంతో పాటు ఉద్యానవన రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కూడా ప్రస్తావించారు.**విశాఖ మెట్రో, అమరావతి ఓఆర్ఆర్‌కు సహకారం** రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర సహకారం అవసరమని చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు, విశాఖ మెట్రో రైలు, బీచ్ రోడ్డు తదితర ప్రాజెక్టుల పురోగతిని ప్రధానికి వివరించారు. ఆయా ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు, నిధులు అందించాలని కోరారు.**స్వర్ణాంధ్ర2047పై వివరాలు** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమలు చేస్తున్న 'స్వర్ణాంధ్ర2047' విజన్‌పై కూడా చంద్రబాబు ప్రధానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిరంతర సహకారం అందించాలని కోరారు.

వ్యాపారులకు భారీ ఊరట..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాసిక్యూషన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాలను తొలగిస్తూ.. కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో జీఎస్టీ ఉల్లంఘనలకు సంబంధించి పన్ను అధికారులు నేరుగా అరెస్ట్ చేసే అవకాశం ఇక ఉండదు. ఇప్పటివరకు తీవ్రమైన పన్ను ఎగవేత, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వంటి కొన్ని కేసుల్లో జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసే అధికారం ఉంది. ఈ అధికారాన్ని పరిమితం చేయడం ద్వారా సాధారణ పన్ను వివాదాలు, వ్యాపార సంబంధిత పొరపాట్లు క్రిమినల్ చర్యల స్థాయికి వెళ్లకుండా చూడాలనే ఉద్దేశంతో సంస్కరణలు తీసుకొచ్చింది కేంద్రం. పన్ను బకాయిల వసూలు, వడ్డీ, జరిమానాల విధింపు వంటి ఇతర చర్యలు మాత్రం కొనసాగుతాయి. అదే సమయంలో జీఎస్టీ కింద ప్రాసిక్యూషన్ ప్రారంభించే పరిమితిని కూడా భారీగా పెంచారు. ఇప్పటివరకు రూ.1 కోటి పన్ను ఎగవేతకు సంబంధించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ ప్రారంభించే అవకాశం ఉండగా.. ఇకపై ఆ పరిమితిని రూ.5 కోట్లకు పెంచారు. అంటే రూ.5 కోట్లకు లోబడిన పన్ను ఎగవేత కేసుల్లో క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు వెళ్లే అవకాశం తగ్గనుంది. ఈ మార్పులను పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయడం, వ్యాపార సంస్థలపై అనవసరమైన చట్టపరమైన ఒత్తిడిని తగ్గించడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో కొత్త సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. జీఎస్టీ 2.0లో భాగంగా కేవలం అరెస్ట్, ప్రాసిక్యూషన్ నిబంధనలే కాకుండా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వ్యవస్థలో మార్పులు, రిఫండ్లను వేగవంతం చేయడం, వివాదాలను తగ్గించడం వంటి పలు అంశాలపై కూడా కౌన్సిల్ దృష్టి సారించింది. మొత్తంగా చూస్తే, జీఎస్టీ అమలులో కఠినమైన క్రిమినల్ చర్యల కంటే పన్ను వసూళ్లు, అనుసరణ, సులభమైన వ్యాపార విధానాలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా తాజా నిర్ణయాలు ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఈ మార్పులు పూర్తిగా అమల్లోకి రావడానికి అవసరమైన చట్టపరమైన సవరణలు, తదుపరి ప్రక్రియ కూడా కీలకం కానున్నాయి.

'బిల్డ్ ఏపీ' మా నినాదం

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించా రు. గత 28 నెలల్లో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు. నదుల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్‌ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. 'ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష' అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

దసరాకు ఏపీఎస్ఆర్టీసీ 5,261 ప్రత్యేక బస్సులు

- రాష్ట్రవ్యాప్తంగా 5,261 సర్వీసుల ఏర్పాటు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయం

అమరావతి,మన జనప్రగతి అక్టోబర్ 08: దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేస్తోంది. పండుగ సీజన్‌లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగున ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి మొత్తం 5,261 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులకు ఊరటనిస్తూ, ఈ ప్రత్యేక బస్సుల్లో ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా సాధారణ ఛార్జీలనే వసూలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక సర్వీసులు అక్టోబర్ 16 నుంచి 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. పండుగకు ముందు, అనగా అక్టోబర్ 16 నుంచి 19 వరకు 3,207 బస్సులను, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 20 నుంచి 25 వరకు 2,054 సర్వీసులను నడపనున్నారు. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయించారు. అత్యధికంగా హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు 1,186 బస్సులు నడుపుతుండగా, విజయవాడకు 1,053, బెంగళూరుకు 475, విశాఖపట్నానికి 440 బస్సులు కేటాయించారు. అలాగే రాజమండ్రికి 347, తిరుపతికి 247, చెన్నైకి 153 సర్వీసులు నడపనున్నారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే, ఎన్టీఆర్ జిల్లా నుంచి అత్యధికంగా 804 ప్రత్యేక సర్వీసులు నడపనుండటం గమనార్హం. ఈ ఏడాది దసరా ఉత్సవాలు అక్టోబర్ 11న ప్రారంభం కానుండగా, 20న విజయదశమి పర్వదినం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని, ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఈనెల 16న విశాఖలో వైసీపీ 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన'

అమరావతి,మన జనప్రగతి అక్టోబర్ 08: ఉత్తరాంధ్రలోని బీసీ వర్గాల గొంతుకను బలంగా వినిపించేందుకు వైసీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలో 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పార్టీకి చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరుకానున్నారని తెలిపింది.ప్రధానంగా రెండు కీలక అంశాలపై ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి. రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించాయి. అదే సమయంలో రాష్ట్రంలో తమ పార్టీకి చెందిన బీసీ నేతలు, కార్యకర్తలపై జరుగుతున్న భౌతిక దాడులను, అన్యాయాలను ఈ వేదిక నుంచి తీవ్రంగా ఖండించాలని నిర్ణయించినట్లు తెలిపాయి.

ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి..

- క్రమటోస్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం

- బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి

న్యూఢిల్లీ, మన జనప్రగతి అక్టోబర్ 08: ఉక్రెయిన్‌పై రష్యా మరోమారు క్షిపణి దాడులతో విరుచుకుపడింది. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోస్క్ పట్టణంలో రద్దీగా ఉన్న ఒక బస్టాప్‌పై జరిగిన రాకెట్ దాడిలో 33 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడగా, ఈ ఘోర దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. ఈ దాడి ధాటికి బస్టాప్ పరిసరాలన్నీ రక్తసిక్తమయ్యాయి. మృతదేహాలు, శిథిలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించాయి. ఈ ఏడాదిలో రష్యా జరిపిన దాడుల్లో పౌరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. రష్యా ఉద్దేశపూర్వకంగానే పౌరులను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాతుకానికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. "ఇది ముమ్మాటికీ ఉగ్రవాద చర్య. దీనికి తగిన ప్రతీకారం తీర్చుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు.

మారుమూల పల్లెలకూ బ్యాంకులు, ఆసుపత్రులు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు.దేశంలో టెలికాం మౌలిక వసతులు ఊహించని రీతిలో విస్తరించాయని మోదీ వెల్లడించారు. దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ నెట్‌వర్క్ చేరుకుందని, ప్రస్తుతం 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు. 2022 నాటి పరిస్థితులతో పోలిస్తే దేశంలో మొబైల్ ఇంటర్నెట్ వేగం ఏకంగా పది రెట్లు పెరగడం గర్వకారణమని చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఇన్వెస్ట్', 'ఇన్నోవేట్' నినాదాలతో మొబైల్స్, టెలికాం పరికరాల తయారీలో భారత్ ప్రపంచ కేంద్రంగా అవతరిస్తోందని కొనియాడారు. డిజిటల్ సేవలు పెరుగుతున్న కొద్దీ ఫోన్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ భద్రతను పటిష్టం చేయడం అత్యవసరమని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం డీప్‌ఫేక్స్, సైబర్ మోసాలు సమాజానికి అతిపెద్ద సవాలుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, టెక్ సంస్థలు, ఆర్థిక రంగాలు కలిసి డీప్‌ఫేక్స్‌ను అడ్డుకునేందుకు ఒక గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల వద్దకు మోసపూరిత సమాచారం చేరకముందే సాంకేతిక సాయంతో అడ్డుకునేందుకు అంతర్జాతీయ టెలికాం ఆపరేటర్లు, జీఎస్ఎంఏ సమష్టిగా పనిచేయాలని సూచించారు.భుత్వ అధినేతగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సమయంలో ఐఎంసీ 10వ వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో ప్రత్యేకమని మోదీ చెప్పారు. ఈ ఏడాది జీఎస్ఎంఏ బోర్డు సమావేశానికి భారత్ వేదికగా నిలవడంపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన టెలికాం నిపుణులకు స్వాగతం పలికారు.

బీసీలే మా వెన్నెముక..

అమరావతి, మన జనప్రగతి అక్టోబర్ 08: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, న్యాయస్థానం నుంచి తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళతామని తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉటంకిస్తూ ఈ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో లోకేశ్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక. వారి ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు" అని అన్నారు. రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకముందే నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. సుప్రీంకోర్టు నుంచి శుక్రవారం (రేపు) కీలక నిర్ణయం వెలువడవచ్చని ఆశిస్తున్నామని, తీర్పు రాగానే అక్టోబర్‌లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాతే కార్పొరేషన్ చైర్మన్ల వంటి నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలకు రిజర్వేషన్ల రొటేషన్ తప్పనిసరిగా చేయాల్సి ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.

సుప్రీంతీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు

- ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెల్లడి

అమరావతి, మన జనప్రగతి అక్టోబర్ 08:ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతో ఈరోజు ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత రెండు నెలలుగా ఎన్నికల ఏర్పాట్లపై కసరత్తు చేస్తున్నామని, అధికారులు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల విధానంలోనే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 2026 ఫిబ్రవరి 5వ తేదీ నాటి ఫొటో ఓటర్ల జాబితాను ఈ ఎన్నికలకు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు వెల్లడించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన ప్రింటింగ్ ప్రెస్‌ను కూడా త్వరలో ఖరారు చేయనున్నట్లు తెలిపారు.

సీఈసీ రాజీనామా చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్‌లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు. ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే దిల్లీకి చేరుకున్నారు. ఇదిలా ఉండగా, సీఈసీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఇండీ కూటమి ఎంపీలు పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ గురువారం భోపాల్‌లో ఆందోళన నిర్వహించింది. వ్యాపమ్ స్కేర్ నుంచి బోర్డ్ ఆఫీస్ స్కేర్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" అనే నినాదంతో భోపాల్ నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామని తెలిపారు.ం

సుప్రీంకోర్టు సడలింపులతోనే నేరాలు పెరుగుతున్నాయి

న్యూఢిల్లీ, మన జనప్రగతి అక్టోబర్ 08: మరణశిక్షలను జీవిత ఖైదుగా మారుస్తున్న విషయంలో సుప్రీంకోర్టు అనుసరిస్తున్న సడలింపు ధోరణిపై జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి క్షమాభావానికి ఎక్కడో ఒకచోట హద్దు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో 'అత్యంత అరుదైన వాటిలో అరుదైన' కేసుల్లోనే మరణశిక్ష విధించేవారని, ప్రస్తుతం మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చడం పెరుగుతోందని ధర్మాసనం పేర్కొంది.

మాదాపురం విద్యా కమిటీ చైర్మన్‌గా చెన్నకేశవులు ఎన్నిక



దేవనకొండ మన జనప్రగతి అక్టోబర్ 08:-ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం మాదాపురం గ్రామంలోని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ వర్గాల నుంచి అభ్యర్థులు పోటీ చేశారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాలంటరీ వింగ్ సంయుక్త కార్యదర్శి కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు బలపరిచిన అభ్యర్థి చెన్నకేశవులు విద్యా కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా సురేష్ ఎన్నికయ్యారు.అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ చెన్నకేశవులు, వైస్ చైర్మన్ సురేష్‌తో పాటు కమిటీ సభ్యులు కప్పట్రాళ్ల దివాకర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు. తమ విజయానికి ప్రోత్సాహం, సహకారం అందించినందుకు దివాకర్ నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీనియర్ న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

- దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి:ఐలు డిమాండ్



పత్తికొండ మన జనప్రగతి అక్టోబర్ 08:-ఆదోనిలో సీనియర్ న్యాయవాది వై.ఆర్. మల్లికార్జునపై కక్షిదారులు దాడి చేయడం హేయమైన చర్య అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ సభ్యులు సూరజ్ నబి, పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు, సీనియర్ అడ్వకేట్ ఎల్లారెడ్డి అన్నారు. న్యాయవాదిపై దాడికి సంబంధించి ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు స్పందించకపోవడం సరైన పద్ధతి కాదని వారు పేర్కొన్నారు.గురువారం పత్తికొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని, వారికి రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు.వై.ఆర్. మల్లికార్జునపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, పోలీసులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో న్యాయవాదులు శ్రీకాంత్‌రెడ్డి, నారాయణస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండను కరువు మండలంగా ప్రకటించాలి

- రెండో రోజు రిలే దీక్షలకు జనసేన,ఎమ్మార్పీఎస్ సంఘీభావం



దేవనకొండ మన జనప్రగతి అక్టోబర్ 08:-దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలనే డిమాండ్‌తో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం రెండో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం, అధికారులు కరువు ప్రకటన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నాయకులు విమర్శించారు. మండలంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సీపీఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు అధ్యక్షతన జరిగిన దీక్షలను సీపీఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిట్టు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కరువు తీవ్రత కారణంగా రైతులు, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని తెలిపారు. అనేక గ్రామాల్లో పంటలు కనీస స్థాయిలో కూడా ఎదగకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట మొక్కలు ఎండిపోయి వాలిపోయాయని, ఇలాంటి పరిస్థితుల్లో పంట దిగుబడి ఎలా వస్తుందని ప్రశ్నించారు. సాంకేతిక కారణాలను చూపుతూ మండలంలో కరువు లేదని చెప్పడం రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి అధికారులు మండలంలో పర్యటించి క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలించాలని కోరారు. వెంటనే దేవనకొండను కరువు మండలంగా ప్రకటించి కరువు పరిహారం, సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.**దీక్షలకు జనసేన, ఎమ్మార్పీఎస్ మద్దతు** కరువు మండల ప్రకటన కోసం చేపట్టిన రిలే దీక్షలకు జనసేన, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సంఘీభావం తెలిపారు. జనసేన సీనియర్ నాయకులు టీచర్ ఉచ్చిరప్ప, మండల నాయకులు ఆర్మీ రామాంజనేయులు, నందు, బడే సాబ్, చంటి బాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పెద్ద రంగన్న, నాయకులు కోటకొండ పెద్దయ్య, కొత్తపేట మాదన్న తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించారు.రైతుల శ్రేయస్సు కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. కరువు మండల ప్రకటన కోసం జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులను కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు.

2030 నాటికి టీబీ రహిత భారతదేశాన్ని సాధించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు బ్యూరో మన జనప్రగతి అక్టోబర్ 08:-2030 నాటికి టీబీ రహిత భారతదేశాన్ని సాధించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని, అందులో భాగంగానే వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జోష్ వర్చువల్ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత కార్యక్రమాన్ని కలెక్టర్ వీక్షించారు. అనంతరం టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా టీబీ బాధితులకు పోషకాహార కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే టీబీ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు టీబీ నిర్మూలనలో యువతను భాగస్వాములను చేయడంతో పాటు, బ్లాక్ స్థాయిలో ఎన్ సిసి క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. టీబీ




లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనల మేరకు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా పూర్తిచేయడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టీబీ చికిత్స పొందుతున్న బాధితుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు జిల్లాలో దాదాపు 1200 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రీన్ కో సంస్థ కర్నూలు జిల్లాలో 455 మంది పేద క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఐదుగురు టీబీ బాధితులకు పోషకాహార కిట్లను అందజేశారన్నారు. డి ఎమ్ హెచ్ ఓ డా.కామేశ్వర ప్రసాద్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా.భాస్కర్, జిల్లా యువజన అధికారి ఐజయ్య, పల్మనాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.వేణుగోపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డా.మల్లికార్జున రెడ్డి, నోడల్ అధికారులు, ఎన్ సిసి క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి

- ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశాలు

కర్నూలు బ్యూరో మన జనప్రగతి అక్టోబర్ 08:-స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఆర్ఓలు, ఏఆర్ఓల నియామకం, పోలింగ్ సిబ్బంది కేటాయింపు, శిక్షణ, బ్యాలెట్ బాక్సులు, ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్లు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు.



పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సుల రవాణా, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు.స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటలూ సీసీ కెమెరాల నిఘా ఉండాలని, అవసరమైన చోట్ల వీడియోగ్రఫీ, లాగ్‌బుక్‌ల నిర్వహణ చేపట్టాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.మద్యం అక్రమ రవాణా, నగదు, బహుమతులు, ఇతర ప్రలోభాలపై పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్లు ఉన్న వ్యక్తులపై నిబంధనల మేరకు ముందస్తు చర్యలు



తీసుకోవాలని సూచించారు.బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించడం నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంఘం మొబైల్ యాప్‌లు, పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నామినేషన్లు, పోలింగ్ శాతం, ఫలితాలు, డిక్లరేషన్ వివరాలను నిర్దిష్ట సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అనిల్ చంద్ర పునేఠా సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

రూ.1.20 కోట్ల విలువైన 589 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్పీ

- **ఇతర రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన కర్నూలు. పోలీసులు.**

కర్నూలు బ్యూరో మన జనప్రగతి అక్టోబర్ 08:-కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో గురువారం 6 వ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు మరియు స్థానిక పోలీసులు రికవరీ చేసిన 589 మొబైల్ ఫోన్లను, సుమారు రూ.1.20 కోట్ల విలువైన ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూఆరు విడతల మొబైల్ రికవరీ కార్యక్రమాల్లో ఇప్పటివరకు రూ.7.36 కోట్ల విలువైన 3,670 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ కేవలం ఆర్థిక విలువ కలిగిన వస్తువు మాత్రమే కాదని, బ్యాంకింగ్ లావాదేవీలు, ఫోన్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు, వ్యక్తిగత సమాచారం, జ్ఞాపకాలు వంటి అనేక ముఖ్యమైన వివరాలు అందులో ఉంటాయన్నారు. అందువల్ల మొబైల్ ఫోన్ పోయినప్పుడు ఆర్థిక



నష్టంతో పాటు బాధితులు భావోద్వేగపరమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు. బాధితుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఐటీ కోర్ టీమ్, సైబర్ ల్యాబ్ పోలీసులు, స్థానిక పోలీసులు సమన్వయంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లను రికవరీ చేసి తీసుకొచ్చారన్నారు.రికవరీ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పొరుగు రాష్ట్రాల నుంచి కర్నూలు పోలీసులు రికవరీ చేశారన్నారు.ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా ఆందోళన చెందకుండా కేంద్ర ప్రభుత్వం అందించిన సీఈఐఆర్ పోర్టల్‌లో వెంటనే మొబైల్ ఐఎంఈఐ నెంబర్ ఇతర వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.సీఈఐఆర్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా పోలీసులు మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేసి రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటారన్నారు .మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత వివరాలను సీఈఐఆర్ లో నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐలు మధుసూదన్ రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ ఎస్ఐలు వెంకట మోహన్, ఆశాలత, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా రక్షణ కోసం నిర్దేశించిన చట్టాలను కాపాడుకోవాలి

ఎమ్మిగనూరు మన జనప్రగతి అక్టోబర్ 08:-మహిళల రక్షణ కోసం నిర్దేశించిన చట్టాలను పూర్తిస్థాయిలో కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి పి. హేమ అన్నారు. గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనిత ఎంపీడీవో సమావేశ భవనంలో అంగన్వాడీ సిబ్బందికి మహిళలు సమానత్వం, వరకట్న నిషేధం, గృహహింస చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్ని అవగాహనలు కల్పించిన నేటికి వరకట్నాలు తీసుకునే దురాచారం పోలేదని మహిళలపై అరాచకాలు జరుగుతూనే ఉన్నాయని జడ్జి తెలిపారు అలాంటి వాటిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ పదం తొక్కి ముందుకు సాగి ప్రజల్లో అవగాహనలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ సైఫునిసా, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రసీదుల్లా, లింగమూర్తి, మల్లికార్జున, జగన్మోహన్, మురళీకృష్ణ, మహేశ్వరి, శ్రావణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మదనపల్లె,మన జనప్రగతి అక్టోబర్ 98:- యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు సిద్ధమయ్యే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్‌తో పాటు భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ, సాధికారిత అధికారి పి. తేజస్విని తెలిపారు.అర్హులైన అన్నమయ్య జిల్లా అభ్యర్థులు అక్టోబర్ 20లోగా మదనపల్లె బి.టి. పీజీ కాంపౌండ్‌లోని జిల్లా బీసీ సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. అక్టోబర్ 27న రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయించిన కేంద్రాల్లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు.మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన 100 మందిని ఎంపిక చేసి విజయవాడ గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నవంబర్ 16 నుంచి ఉచిత శిక్షణ అందిస్తారు. వివరాలకు 7989819470 నంబర్‌లో సంప్రదించాలని అధికారి సూచించారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో



సిద్ధవటం మన జనప్రగతి అక్టోబర్ 08:-మండలంలోని కడపాయపల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో నరసింహులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీల హాజరు, పనుల నమోదు వివరాలను పరిశీలించారు. సమీప కొండ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న కందకాల కాలువ పనులను పరిశీలించిన ఆయన, 35 మంది కూలీలు పనులకు హాజరైనట్లు తెలిపారు. కొండ ప్రాంతాల్లో వర్షపు నీటిని కందకాల ద్వారా నిల్వ చేయడం వల్ల వన్యప్రాణులకు నీటి లభ్యతతో పాటు కొండ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కూలీలు చేసిన పనులకు సకాలంలో నగదు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్‌లో భోజన నాణ్యతపై తనిఖీ



సిద్ధవటం మన జనప్రగతి అక్టోబర్ 08:-మండల కేంద్రమైన సిద్ధవటంలోని స్మార్ట్ కిచెన్ సెంటర్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పి.కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం స్మార్ట్ కిచెన్‌ల ద్వారా నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టిందని డాక్టర్ మురళీమోహన్ తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి అరుణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీ నరసమ్మ, సూపర్‌వైజర్ మౌలాలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డి.ఎస్.పి



కర్నూలు బ్యూరో మన జనప్రగతి అక్టోబర్ 08:-కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని పత్తికొండ నూతన డీఎస్పీ వంశీధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పత్తికొండ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వంశీధర్ గౌడ్ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందించారు.పత్తికొండ సబ్ డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు.

13 మద్యం దుకాణాలకు లాటరీ ద్వారా లైసెన్సుదారుల ఎంపిక

- 78 దరఖాస్తులతో రూ.2.34 కోట్ల ఆదాయం..
- మరో 4 దుకాణాలకు త్వరలో నోటిఫికేషన్



మదనపల్లె,మన జనప్రగతి అక్టోబర్ 98:- అన్నమయ్య జిల్లాలో 202627 సంవత్సరానికి సంబంధించి పునరుద్ధరణకు నోచుకోని 17 మద్యం దుకాణాలకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. వీటిలో 13 దుకాణాలకు 78 దరఖాస్తులు రావడంతో గురువారం లాటరీ పద్ధతిలో లైసెన్సుదారులను ఎంపిక చేశారు. మిగిలిన నాలుగు దుకాణాలకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో త్వరలో మరోసారి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.మదనపల్లె కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ఆధ్వర్యంలో దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ నిర్వహించారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున మొత్తం 78 దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.2.34 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. లాటరీలో ఎంపికైన వారి వివరాలను అధికారిక రిజిస్టర్‌లో నమోదు చేశారు.రాయచోటి మున్సిపాలిటీలోని ఏఎంవై/01 దుకాణానికి ఎం. వెంకటరామిరెడ్డి, ఏఎంవై/03 దుకాణానికి కటారు మదన కుమార్ ఎంపికయ్యారు. చిన్నమండెం ఏఎంవై/16 దుకాణానికి దాసరి ఉమాదేవి, లక్కిరెడ్డిపల్లి ఏఎంవై/18కు లక్ష్మీపతి, గాలివీడు ఏఎంవై/21కు కె. ఈశ్వర్ రెడ్డి, ములకలచెరువు ఏఎంవై/86కు రబ్బా చరణ్, పెద్దమండ్యం ఏఎంవై/91కు బైనా మధుకరారెడ్డి, పీటీఎం ఏఎంవై/93కు దాదం రేవతి, గుర్రంకొండ ఏఎంవై/97కు సుంకర శివ ప్రసాద్ లాటరీలో విజేతలుగా నిలిచారు.అదేవిధంగా పుంగనూరు మున్సిపాలిటీలోని సీటీఆర్/61 దుకాణానికి పగడాల అభినయ్, సీటీఆర్/64కు కుమారిలి కృష్ణ, సీటీఆర్/65కు లంకిపల్లి సాయి వంశీ, సోమల సీటీఆర్/70 దుకాణానికి గణేష్ నాయుడు వడలమూడి ఎంపికయ్యారు.లాటరీలో ఎంపికైన వారు నిబంధనల ప్రకారం వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్నులో నాలుగో వంతు, పర్మిట్ రూమ్ రుసుములో మూడో వంతు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. నిర్ణీత మొత్తాలను చెల్లించిన అనంతరం ఎంపికను ఖరారు చేసి లైసెన్సులు జారీ చేస్తామని పేర్కొన్నారు.మొత్తం 17 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయగా, 13 దుకాణాలకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయని, మిగిలిన నాలుగు దుకాణాలకు దరఖాస్తులు అందలేదని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఆయా దుకాణాలకు త్వరలో మరో నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. మధుసూదన్, ఏఈఎస్ వై. జోగేంద్ర, ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐలు, ఎక్సైజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పట్టించుకోని అధికారులు



చిట్వేలి మన జనప్రగతి అక్టోబర్ 08:-పెనగలూరు మండలం లోని గ్రామాలలో వర్షాలు పడి మురికి నీరు నిలబడి దోమలు పెరిగి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రభుత్వ అధికారులు వాటిని గమనించి పారిశుద్ధ్య పనులను అప్రమత్తం చేయాలని పెనగలూరు మండల సిపిఐ కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అన్నారు. గురువారం మండల అభివృద్ధి అధికారి మోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వీధిలైట్లు వెలగక రోడ్ల పైన విష పురుగులు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు గ్రామాలలో మురికి నీటిని రోడ్లపై నుండి తొలగించి బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసి జబ్బులు బారిన పడకుండా ప్రజలను కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి ఆదినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, దళిత హక్కుల పోరాట సమితి ఏరియా కార్యదర్శి కటారి గోపాల్, మండల కార్యదర్శి పందికాళ్ళ శివశంకర్, మండల కమిటీ సభ్యులు రేవూరి శంకరయ్య, డిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు ఎర్రవల్లి రవీంద్ర పాల్గొన్నారు.

టీబీ నివారణపై విద్యార్థుల అవగాహన ర్యాలీ



సిద్ధవటం మన జనప్రగతి అక్టోబర్ 08:-టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా సిద్ధవటం మండల కేంద్రంలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు పి.కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు, కడప జిల్లా వైద్యాధికారి డాక్టర్ యుగంధర్ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎగువపేట మండల పరిషత్ కార్యాలయం నుంచి రత్న సభాపతి నగర్, బ్రాహ్మణ వీధి, పోలీస్ లైన్ క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించి టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. టీబీ సోకిన వారు వైద్యుల సూచనల మేరకు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ మురళీమోహన్ సూచించారు. దీర్ఘకాలిక దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. టీబీపై అందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన చికిత్సతో వ్యాధి నుంచి కోలుకోవచ్చని తెలిపారు. టీబీ బాధితులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో టీబీ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీ నరసమ్మ, హెల్త్ సూపర్వైజర్ మౌలాలి, టీబీ సూపర్వైజర్ శ్రీధర్, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరిపాడుకు తారు రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీధర్



చిట్వేలి మన జనప్రగతి అక్టోబర్ 08:-ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి లేక నిత్యం అవస్థలు పడుతున్న నగరిపాడు గ్రామ ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు సాకారమైంది. చిట్వేలి కోడూరు ప్రధాన రహదారి నుంచి నగరిపాడు గ్రామం వరకు నూతనంగా నిర్మించిన తారు రోడ్డును రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టీడీపీ బాధ్యులు, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గురువారం అధికారికంగా ప్రారంభించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారుల పర్యవేక్షణలో నాబార్డు నిధుల సహాయంతో సుమారు రూ. 1.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ తారు రోడ్డు నిర్మాణాన్ని అత్యంత నాణ్యతతో పూర్తి చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు, చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున, రాజు కుంట మాజీ సర్పంచ్ గుత్తి నరసింహ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ఎన్‌డిఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు కాకినాడలో నారెడ్కో హోమ్ ఎక్స్‌పో



కాకినాడ మన జనప్రగతి అక్టోబర్ 08:-నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో)కాకినాడ చాప్టర్ ఆధ్వర్యంలో ఈనెల 9, 10, 11 తేదీలలో స్థానిక మెయిన్ రోడ్డులోని ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్‌లో నారెడ్కో హోమ్ ఎక్స్‌పో 2026ను భారీ ఎత్తున నిర్వహించనున్నారు.ఈ ప్రదర్శన ఏర్పాట్లకు సంబంధించిన సమన్వయ సమావేశం, కర్టెన్ రైజర్ కార్యక్రమం నగరంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో ఈ వివరాలను కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు పేర్ల వేణుగోపాలరావు,కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు దండం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పెనుమత్స పృథ్వీరాజులు వివరాలు వెల్లడించారు.కాకినాడ చాప్టర్ ప్రారంభమైన ఏడాది తొమ్మిది నెలల్లోనే భవన, లేఔట్ నిబంధనలపై జేఎన్‌టీయూ కాకినాడ సహా పలు వేదికలపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు.నిర్మాణ రంగంలో ఆధునిక సాంకేతికత, బడ్జెట్ అంచనాలు, అగ్నిమాపక భద్రత వంటి కీలక అంశాలపై సెమినార్లు నిర్వహిస్తూ బిల్డర్లు, డెవలపర్లకు నిరంతరం తోడ్పాటు అందిస్తున్నామని వివరించారు.ప్రజలకు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత సులభంగా చేరువ చేసే లక్ష్యంతోనే ఈ హోమ్ ఎక్స్‌పోను ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఒకే ప్రాంగణంలో ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వ్యక్తిగత గృహాలతో పాటు నిర్మాణ సామగ్రి ప్రదర్శనలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.నాణ్యత,విశ్వసనీయతతో కూడిన ప్రాపర్టీలను ఎంచుకునేందుకు వినియోగదారులకు,పెట్టుబడిదారులకు ఈ ఎక్స్‌పో అద్భుతమైన వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రదర్శనలో స్టాళ్లు ఏర్పాటు చేస్తున్న బిల్డర్లు, వాణిజ్య భాగస్వాములకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు వీరంరెడ్డి వెంకటరమణమూర్తి, కోశాధికారి విత్తనాల నాగేశ్వరరావు, సభ్యుడు యాళ్ళ వెంకటేశ్వరరావు, ఇంకా మొసలికంటి సురేష్, సూరాడ దుర్గాప్రసాద్, ఏకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల భద్రతకు సీసీ కెమెరాలు



సిద్ధవటం మన జనప్రగతి అక్టోబర్ 08:-మండల కేంద్రమైన సిద్ధవటం రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ రికార్డుల భద్రత, కార్యాలయ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సిదవటం మండలానికి చెందిన డీఎంవె మైక్రో కెమికల్స్ అధినేత బండి జక్కరయ్య రూ.20 వేల విలువైన నాలుగు సీసీ కెమెరాలను ఉచితంగా అందించారని తెలిపారు. ప్రభుత్వ రికార్డులు, ముఖ్యమైన దస్త్రాలు భద్రంగా ఉండటంతో పాటు కార్యాలయంలో పారదర్శకత, పర్యవేక్షణ మరింత మెరుగుపడేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో సీసీ కెమెరాలను అందించిన బండి జక్కరయ్యను తహసీల్దార్ విజయ్‌కుమార్ శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకూడాలలో సబ్సిడీ శెనగ విత్తనాల పంపిణీ



లింగాల మన జనప్రగతి అక్టోబర్ 08:- మండలంలోని పెద్దకూ డాల రైతు సేవా కేంద్రంలో శెనగ విత్తనాల కోసం నమోదు చేసుకున్న రైతులకు గురువారం సబ్సిడీపై శెనగ విత్తనాలను మండల వ్యవసాయ అధికారి అంగోత్ రమేష్ పంపిణీ చేశారు.మండలానికి ఇప్పటి వరకు 1,250 క్వింటాళ్ల శెనగ విత్తనాలు మంజూరయ్యాయని వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. పెద్దకూడాల, బోనాల, కామసముద్రం, వెలిదండ్ల గ్రామాల్లో ఇప్పటివరకు 439.8 క్వింటాళ్ల శెనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకుని సాగులో మంచి దిగుబడులు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర ఇన్‌చార్జి యువతేజతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి లైన్స్ క్లబ్ ఆఫ్ టౌన్ రాయచోటి ద్వారా రక్తదానం

● లయన్ ఆంజనేయులు రెడ్డి హరినాథ్ రెడ్డి



అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి అక్టోబర్ 08:-రాయచోటి స్థానిక సి.ఆర్ డిగ్రీ కాలేజీ నందు పనిచేయుచున్న నాగార్జునకు ఆపరేషన్ నిమిత్తం రక్తదానం చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు ఎస్ ఆంజనేయ రెడ్డి తెలియజేశారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సి ఆర్ కాలేజీలో పనిచేస్తున్న నాగార్జునకు ఆపరేషన్కు రక్తం అవసరమైందని ఆపదలో ఉన్న సమయంలో రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు ఆరోగ్యకరంగా ఉన్న వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని తెలియజేశారు అనంతరం దాత లయన్ మనోహర్ రాజు మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా చేయుచున్న సేవా కార్యక్రమాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు అనంతరం మాజీ అధ్యక్షులు లయన్ పి శివారెడ్డి మాట్లాడుతూ రాయచోటిలో ప్రజలకు ఇబ్బంది ఉన్న వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్ మనోహర్ రాజు దీప బ్లడ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



చిట్వేలి మన జనప్రగతి అక్టోబర్ 08:-సమాజ అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్. చంద్రశేఖర్ అన్నారు.గురువారం చిట్వేలిలో, అంగన్వాడి ఉద్యోగులతో మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంతో పాటు పిల్లల ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక విద్య వంటి సేవలను అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్నారని తెలిపారు.అంగన్వాడీ ఉద్యోగులు చాలాకాలంగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్లు, పెన్షన్, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సొంత భవనాలు, పౌష్టికాహారం, ఇతర వనరులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. యాప్ ల పని భారం తగ్గించాలని, అంగన్వాడీలకు, ధరలకు అనుగుణంగా,వేతనాలు పెంచడం లేదని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని,అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ మహాసభలు అక్టోబర్ 10,11 తేదీల్లో సూర్య పేటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకి ర్యాలీ, బహిరంగ సభ,11వ తేదీ ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సుబ్బారావమ్మ,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి,జిల్లాప్రధాన కార్యదర్శి ,సుబ్రహ్మణ్యం,యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, బాల సుబ్రమణ్యం పాల్గొంటారని తెలిపారు.

పేదలకు విద్యే ఆస్తి: మంత్రి నారాయణ



నెల్లూరు, మన జనప్రగతి అక్టోబర్ 08:- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మూలాపేటలోని డీఎస్ఆర్ ప్రభుత్వ హైస్కూల్లో గురువారం ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులతో మంత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. డీఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఆధునీకరించిన పాఠశాలను పరిశీలించిన అనంతరం విద్యా కమిటీ సభ్యులను సత్కరించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ప్రభుత్వ పాఠశాలలను సీఎస్ఆర్ నిధులతో ఆధునీకరించి పేద విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్ తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా నెల్లూరు సిటీలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు.పొంగూరు షరణి మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయి విద్యా వాతావరణాన్ని పేద విద్యార్థులకు ఉచితంగా అందించడమే లక్ష్యమన్నారు.కార్యక్రమంలో డీఈఓ బాలాజీరావు, ఎంఈఓ తిరుపాల్, ఐసీడీఎస్ పీడీ శైలజ, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, అధికారులు, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట సన్నద్ధత



మదనపల్లె,మన జనప్రగతి అక్టోబర్ 08:- స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు.ఎన్నికల సన్నద్ధతపై గురువారం కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్, ఎన్నికల సామగ్రి, సిబ్బంది నియామకం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించే అంశంపై కలెక్టర్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు.అన్నమయ్య జిల్లా నుంచి కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేపట్టి, యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

ఐసీఎస్ఈ జిమ్నాస్టిక్స్ నేషనల్స్లో హెచ్పీఎస్కే విద్యార్థుల సత్తా

- 13 పతకాలు సాధించి సత్తా చాటిన కడప హెచ్పీఎస్కే విద్యార్థులు



కడప మన జనప్రగతి అక్టోబర్ 08:-ఐసీఎస్ఈ జిమ్నాస్టిక్స్ నేషనల్స్లో ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప (హెచ్పీఎస్కే) విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కర్ణాటకలో నిర్వహించిన అండర్-19 అక్రోబాటిక్స్ విభాగంలో మొత్తం 13 పతకాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఇందులో 2 స్వర్ణ, 6 రజత, 5 కాంస్య పతకాలు ఉన్నాయి.పురుషుల జంట విభాగంలో షోయబ్ హుస్సేన్, సదా సఫా స్వర్ణ పతకం సాధించారు. మిక్స్డ్ పెయిర్ విభాగంలో సుహైల్ అహ్మద్, యుహానా తబస్సుమ్ రజత పతకం కైవసం చేసుకున్నారు. పురుషుల గ్రూప్ విభాగంలో హేమంత్, తరుణ్, రోహన్, మోహనేష్ రజత పతకం సాధించారు.మహిళల జంట విభాగంలో వైష్ణవి, నిర్విక కాంస్య పతకం సాధించగా, మహిళల ట్రియో విభాగంలో నిహిరా, వేద, మోక్షిత కాంస్య పతకాలను దక్కించుకున్నారు.విద్యార్థుల విజయంపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసి వారిని అభినందించింది. విద్యార్థులకు శిక్షణ అందించిన జిమ్నాస్టిక్స్ కోచ్ అలీం బాషాను ప్రత్యేకంగా ప్రశంసించింది. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ సహకారం అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ సింగ్కు యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

హాస్టల్ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి



చిట్వేలి మన జనప్రగతి అక్టోబర్ 08:-సంక్షేమ వసతి గృహాలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఏఐటియుసి నియోజకవర్గం అధ్యక్షులు మాదరాజు గంగాధర్, ప్రధాన కార్యదర్శి దాసరి జయచంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చిట్వేలి లో హాస్టల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్స్, పారిశుద్ధ్య కార్మికులు, హెల్త్ వర్కర్స్ లను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వారి జీతాలు దయనీయంగా ఉన్నాయని తెలిపారు. తక్కువ వేతనంతో కుటుంబ పోషణ సాధ్యం కావడం లేదని, వారందరికీ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్ లోని ఆప్కోస్ విధానాన్ని రద్దు చేసి అందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో హాస్టల్ కార్మికులు ఇంద్ర మహేశ్వర, వెంకటరమణ, బలరామ రాజు, చిన్నక్క, నరసింహులు, అపర్ణ పాల్గొన్నారు.

లోయోలా పాలిటెక్నిక్లో క్యాంపస్ డ్రైవ్

- ఆఫర్ లెటర్లు అందుకున్న విద్యార్థులు



పులివెందుల అర్బన్ మన జనప్రగతి అక్టోబర్ 08:లోయోలా పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల ఉపాధి కల్పనే ధ్యేయంగా 'మ్యాజిక్ బస్' ఆధ్వర్యంలో క్యాంపస్ నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.కళాశాలలోని ఆరు విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ ఇంటర్వ్యూలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.నాలుగు ప్రముఖ సంస్థల హెచ్.ఆర్.ప్రతినిధులు హాజరై విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు.ఎంపికైన అభ్యర్థులకు తొలుత ఆరు నెలల పాటు ఇంటర్న్షిప్ కల్పించి వారి ప్రతిభ ఆధారంగా శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులకు అధికారికంగా ఆఫర్ లెటర్లను అందజేశారు.ప్రిన్సిపాల్ ఫాదర్ బ్రిట్టో చొరవపై ప్రశంసలు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బ్రిట్టో ప్రత్యేక చొరవ కనబరిచారు.ప్రముఖ కంపెనీల సమన్వయంతో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించిన ఆయన కృషిని అధ్యాపక బృందం,విద్యార్థులు కొనియాడారు.అనంతరం ఫాదర్ బ్రిట్టో మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు అభినందిస్తూ భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.


చదువే అత్యంత కీలకమైన ఆయుధం: మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు, అక్టోబర్ 8 (మన జనప్రగతి): విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, చదువే జీవితంలో అత్యంత కీలకమైన ఆయుధమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. మూలాపేటలో శ్రీ అన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతి సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సరస్వతి సమాజం సేవలను అభినందించారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని, పార్ట్టైమ్ ఉద్యోగం చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 విధానం ద్వారా ఉన్నత వర్గాలు నిరుపేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమాజం చైర్మన్ మోపూరు పెంచలయ్య, షరణి పొంగూరు, డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నేమకల్లులో ఇంటి పట్టాలు..పాలం పాసు పుస్తకాలు పంపిణీ పండుగ..

● ముఖ్య అతిథిగా పాల్గొననున్న.. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



బొమ్మనహాల్ మన జనప్రగతి అక్టోబర్ 08:-మండల పరిధిలో నేమకల్లు గ్రామంలో నేడు సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు, అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు, పొలం పాసుపుస్తకాలు అందజేస్తారు,ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం,జనసేన, బీజేపీ కూటమి నాయకులు, అభిమాన కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కురుబ మల్లన్న పిలుపునిచ్చారు, ముఖ్యంగా రైతులు,పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జర్నలిస్టు అవార్డుల దరఖాస్తుల గడువు పొడిగింపు

విజయవాడ, అక్టోబర్ 8 (మన జనప్రగతి): ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు. మొత్తం 12 అవార్డులకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు నగదు పురస్కారాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను విజయవాడలోని సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయానికి గడువులోగా పంపించాలని సూచించారు.

అన్నమయ్య జిల్లాలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్



మదనపల్లె మన జనప్రగతి అక్టోబర్ 08: అన్నమయ్య జిల్లాలో ఎల్విన్ ఎనర్జీ సంస్థలో ఉద్యోగాల భర్తీకి ఏపీఎస్ఎస్డీసీ ఆధ్వర్యంలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. శ్యామ్ మోహన్ తెలిపారు.ఫీల్డ్ మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ పోస్టులకు ఇంటర్ లేదా డిగ్రీ అర్హత కలిగిన 18 నుంచి 30 ఏళ్ల పురుష అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఉద్యోగం అన్నమయ్య జిల్లాలోని అన్ని మండలాల్లో ఉంటుంది. నెలకు రూ.45 వేల వేతనంతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తారు.అభ్యర్థుల ఎంపిక కోసం అక్టోబర్ 13న పీలేరు ప్రభుత్వ ఐటీఐలో, అక్టోబర్ 14న మదనపల్లెలోని లక్ష్మీ రెడ్డి ప్రైవేట్ ఐటీఐలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరుకా వాలని అధికారులు సూచించారు.మరిన్ని వివరాలకు 91771 43 181, 6301 612761, 9618655759 నంబర్లను సంప్రదించవచ్చు.

హెచ్ఆర్ఏజే మీడియా సెక్రటరీగా వినమ్ కుమార్ నియామకం



పులివెందుల టౌన్ మన జనప్రగతి అక్టోబర్ 08:- హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (హెచ్ఆర్ఏజే) పులివెందుల నియోజకవర్గ మీడియా సెక్రటరీగా బోనాల వినమ్ కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు 'హెచ్ఆర్ఏజే' జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావు ఆదేశాల మేరకు, కడప జిల్లా అధ్యక్షుడు మేకల మని యాదవ్, గురువారం వినమ్ కుమార్కు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వినమ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావుకు, జిల్లా అధ్యక్షుడు మేకల మునియాదవ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించే హక్కును కలిగి ఉన్నారని, ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు నియోజకవర్గ స్థాయిలో నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

అందరికీ అందుబాటులోకి సలావుద్దీన్ జువెలర్స్



కడప మన జనప్రగతి అక్టోబర్ 08:-కడప నగరంలోని బీకేఎం వీధిలో సలావుద్దీన్ జువెలర్స్ నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రముఖ సంఘ సేవకుడు, జువెలర్స్ వ్యాపారి సయ్యద్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ వ్యాపారులు, అభిమానులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ సలావుద్దీన్ నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సలావుద్దీన్ జువెలర్స్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్‌గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా, షేక్ ఉమైర్, తులసిరెడ్డి అమీర్‌బాబు, షరీఫ్‌ఖాన్, తౌహీద్‌ఖాన్, అల్లాబకాష్, విజయ్‌జ్యోతి తదితరులతో పాటు నగరంలోని ప్రముఖ వ్యాపారులు, నాయకులు, సలావుద్దీన్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొని నూతన జువెలర్స్ బ్రాంచ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

సోలార్‌ను సద్వినియోగం చేసుకోండి

- ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై అవగాహన



పీలేరు మన జనప్రగతి అక్టోబర్ 08:-విద్యుత్ వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత్ బిజిలీ యోజన (రూఫ్‌టాప్ సోలార్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఈఈ శివయ్య సూచించారు. కలకడ మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారులకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిప్యూటీ ఈఈ శివయ్య మాట్లాడుతూ ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, రాయితీలు, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి వినియోగదారుడు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సోలార్ ప్యానెళ్ల ఏర్పాటులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, గుర్తింపు పొందిన విక్రేతల ద్వారా మాత్రమే సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. వినియోగదారుల సందేహాలను నివృత్తి చేసి, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్ కుమార్, టీడీపీ మండల ఇన్‌చార్జి ప్రభాకర్ నాయుడు, బ్యాంకర్లు, సోలార్ విక్రేతలు, వినియోగదారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపులో పారదర్శకత

● లక్కీడ్రా ద్వారా 27 దుకాణాలకు లైసెన్సుల కేటాయింపు



కడప, అక్టోబర్ 8 (మన జనప్రగతి): మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను నిబంధనల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. 202627 ఎక్సైజ్ పాలసీలో భాగంగా ఏ4 మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపునకు గురువారం కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జేసీ సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నోటిఫై చేసిన 60 దుకాణాల్లో 27 దుకాణాలకు లైసెన్సులను లక్కీ డ్రా ద్వారా కేటాయించినట్లు జేసీ తెలిపారు.అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలో నిబంధనల ప్రకారం లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు, జిల్లా అధికారి రమేష్, అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

విత్తనాల కోసం అన్నదాతల ఆవేదన..!

● రైతుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నాగేళ్ల సాంబశివారెడ్డి
● ఎకరాకు రెండు ప్యాకెట్ల విత్తనాలు ఇవ్వాలని డిమాండ్
● అధికారుల హామీతో నిరసనకు తెర



వేముల మన జనప్రగతి అక్టోబర్ 08:-సబ్సిడీ బుడ్డ శనగ విత్తనాల పంపిణీలో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వేముల మండలం గొల్లలగూడూరు గ్రామ సచివాలయంలోని రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ఎకరాకు ఒక ప్యాకెట్ కాకుండా రెండు ప్యాకెట్ల బుడ్డ శనగ విత్తనాలు అందించాలని రైతులు డిమాండ్ చేశారు. సాగు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో అవసరమైన విత్తనాలు అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల సమస్య తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి రైతులతో కలిసి ఆందోళనలో పాల్గొని వారికి మద్దతుగా నిలిచారు. రైతుల ఇబ్బందులను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాగుకు అవసరమైన మేరకు విత్తనాలు అందించాలని,రైతులకు విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.రైతుల డిమాండ్‌పై ఏ.డి. ప్రభాకర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జి.పి. ఓబులేసు రైతులతో మాట్లాడుతూ...ఎకరాకు రెండు ప్యాకెట్ల చొప్పున, ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు గరిష్టంగా ఎనిమిది ప్యాకెట్ల బుడ్డ శనగ విత్తనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు.ఈ కార్యక్రమంలో ఈసీ మహేశ్వర్‌రెడ్డి,గజ్జల చంద్రశేఖర్‌రెడ్డి,నాగేళ్ల మహేశ్వర్‌రెడ్డి,దుంపల రమణారెడ్డి,జయసింహారెడ్డి,రవిశంకర్‌రెడ్డి,చంద్ర ఓబులరెడ్డితో పాటు గొల్లలగూడూరు,పెర్నపాడు,పెండ్లూరు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు 1,320 సైకిళ్ల పంపిణీ



నెల్లూరు, మన జనప్రగతి అక్టోబర్ 08:- పేద విద్యార్థుల చదువుకు దూరం అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో మంత్రి పొంగూరు నారాయణ సొంత నిధులతో చేపట్టిన ఉచిత సైకిళ్ల పంపిణీలో భాగంగా రెండో విడతలో 1,320 సైకిళ్లను పంపిణీ చేశారు.దర్గామిట్ట జెడ్పీ హైస్కూల్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు రూరల్ పరిధిలోని 11 ప్రభుత్వ హైస్కూళ్లకు చెందిన 770 మంది విద్యార్థులతో పాటు కేవీసీ కాలేజీకి చెందిన 550 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తన బాల్యంలో సైకిల్ కొనుగోలు చేసే స్థోమత లేక మూడు కిలోమీటర్లు నడిచి పాఠశాలకు వెళ్లేవాడినని తెలిపారు. పేద విద్యార్థులు ఆ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సొంత నిధులతో సైకిళ్లు అందిస్తున్నట్లు చెప్పారు. సిటీ, రూరల్ పరిధిలో 10 వేల మంది విద్యార్థులకు రూ.6 కోట్లతో సైకిళ్లు ఇవ్వాలని నిర్ణయించామని, ఇప్పటికే తొలి విడతలో 7 వేల సైకిళ్లు, తాజాగా 1,320 సైకిళ్లు పంపిణీ చేశామని, మిగిలిన వారికి జనవరిలో అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పొంగూరు షరణి, డీఈవో బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.ఇది పత్రికలో ప్రచురణకు సరిపోయేలా ప్రధాన గణాంకాలు, మంత్రి వ్యాఖ్యలు మాత్రమే ఉంచి కుదించిన రూపం.

గుడ్ల ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానం: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి మన జనప్రగతి అక్టోబర్ 08:- సరసమైన ధరలో నాణ్యమైన ప్రోటీన్ అందించే గుడ్డు పోషకాహారానికి చౌకైన వనరు అని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.2024-25లో రాష్ట్రం 2,739.04 కోట్ల గుడ్లను ఉత్పత్తి చేసిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో 18.37 శాతం అని తెలిపారు. రాష్ట్రంలో 1,190.88 లక్షల కోళ్ల సంపదతో పౌల్ట్రీ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పౌల్ట్రీ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026-29 ద్వారా ఆధునిక యూనిట్లు, మౌలిక సదుపాయాలు, వడ్డీ రాయితీలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. స్థానికంగా గుడ్ల వినియోగం, పౌల్ట్రీ ఉత్పత్తుల ఎగుమతులను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రైతుల ఆదాయం పెంపుతోపాటు ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. పౌల్ట్రీలో వ్యాధుల నియంత్రణ, బయోసెక్యూరిటీ, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



వేంపల్లె మన జనప్రగతి అక్టోబర్ 08: ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫోటో గ్రాఫర్ ప్రేమ్ కుమార్ రెడ్డి కుటుంబానికి వేంపల్లె ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ తరుపున ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఆ యూనియన్ సభ్యులు మృతునికి సంతాపం వ్యక్తం చేస్తూ సోదరుడు చందు కి నగదు అందించారు. ఫోటో గ్రాఫర్ కుటుంబానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మృతుని ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. అలాగే ఆ రోడ్డు ప్రమాదంలోనే మృతుని సోదరుడు చందు కూడా గాయాలయ్యాయి. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు పరామర్శించారు. ఈ యూనియన్ సభ్యులు మేడా శ్రీనివాసులు, సాయిరాం దివాకర్ రెడ్డి, మహేష్, బాబు, గణపతి, సూరి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

టెక్నాలజీతో ఏపీ టూరిజానికి సరికొత్త హంగులు



అమరావతి/స్పెయిన్, అక్టోబర్ 08:- ఆధునిక సాంకేతికతను వినియోగించి ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. స్పెయిన్‌లోని సెవిల్లెలో జరుగుతున్న టూరిజం ఇన్నోవేషన్ సమ్మిట్-2026 లో మంత్రి పాల్గొని పర్యాటక రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ వినియోగంపై ప్రసంగించారు. అంతర్జాతీయ పర్యాటక రంగంలో అమలవుతున్న నూతన విధానాలను అధ్యయనం చేసి, వాటిని ఏపీలో అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఏపీలో పిలిగ్రిమ్, ఎకో టూరిజంతో పాటు తీర ప్రాంతాల్లో వెల్‌నెస్ సెంటర్లు, అమ్యూస్‌మెంట్ పార్కులు, స్టార్ హోటళ్లు, రిసార్టులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఎక్స్‌ప్లరర్ సంస్థతో కుదిరిన ఎంఓయూ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి 130కి పైగా భాషల్లో 100 పర్యాటక ప్రాంతాల వివరాలను ఉచితంగా తెలుసుకునే డిజిటల్ గైడ్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు.పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, పీపీపీ విధానంలో ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సమ్మిట్‌లో పలువురు అంతర్జాతీయ పర్యాటక ప్రముఖులతో చర్చలు జరిపి, వారికి ఏపీ పర్యాటక ప్రాంతాల వివరాలను అందించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా పలువురు పర్యాటక ప్రముఖులకు మంత్రి 'టూరిజం ఇన్నోవేషన్ అవార్డులు' ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏపీటీఏ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదరికాన్ని అనుభవించా...

● పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తా...



నెల్లూరు, మన జనప్రగతి అక్టోబర్ 08: పేదరికాన్ని స్వయంగా అనుభవించిన తనకు నిరుపేద విద్యార్థుల కష్టాలు తెలుసని, అందుకే వారికి కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 80 వేల ఇళ్లకు వెళ్లినప్పుడు విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థుల పరిస్థితులను గమనించానని, వారికి నాణ్యమైన విద్య అందిస్తానని ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు చెప్పారు.నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 23 ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దాతల సహకారంతో 15 పాఠశాలల్లో ఆధునీకరణ పనులు చేపట్టామని, సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వంపై భారం లేకుండా విద్యా వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో రూ.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో స్విమ్మింగ్ పూల్ సహా డాక్టర్ అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, ల్యాబ్‌లు, రోబోటిక్స్, ఆస్ట్రో ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, మ్యూజిక్, డ్యాన్స్ గదులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి వివిధ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పొంగూరు షరణి మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో అధికారులు, విద్యా కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



పీలేరు మన జనప్రగతి అక్టోబర్ 08:-గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు, యుక్తవయసు బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ పీలేరు ప్రాజెక్టు సీడీపీవో రెడ్డి రమణమ్మ సూచించారు. పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ పీలేరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు పోషణ మాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు, యుక్తవయసు బాలికల్లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే అదనపు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పీలేరు సూపర్‌వైజర్ స్వరూప మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల పిల్లల ఎదుగుదలను పర్యవేక్షిస్తూ తల్లిదండ్రులకు తగిన సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు.డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. టీడీపీ నాయకులు కోటపల్లి బాబురెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, టీడీపీ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, బీజేపీ నాయకులు రమణ, మహిళా అధ్యక్షురాలు సుధారాణి, అంగన్వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక

09 - 10 - 2026

మహిళల హక్కులు, రక్షణపై అవగాహన సదస్సు





కర్నూలు బ్యూరో, అక్టోబర్ 8 (మన జనప్రగతి): మహిళలు తమ చట్టపరమైన హక్కులు, రక్షణలు, లింగ సమానత్వంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, లా కాలేజీ, విద్యాశాఖ సహకారంతో మహిళల హక్కులు, రక్షణ, ప్రాథమిక హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. గృహహింస నిరోధక చట్టం–2005, వరకట్న నిషేధ చట్టం–1961 ద్వారా మహిళలకు కల్పించిన రక్షణలను వివరించారు. పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం–2013పై అవగాహన కల్పించారు. మహిళలకు సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు.అనంతరం వరకట్న నిషేధ ప్రతిజ్ఞ చేయించి, మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన 181 టోల్‌ఫ్రీ నంబర్‌పై వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా న్యాయ సేవా సదన్ నుంచి కొండారెడ్డి బురుజు వరకు వరకట్న నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసులు, వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది, లా కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఓటరు జాబితాపై ప్రత్యేక పునఃపరిశీలన

- అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడమే లక్ష్యం



కడప, అక్టోబర్ 8 (మన జనప్రగతి): అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ప్రత్యేక పునఃపరిశీలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణ2026లో భాగంగా జూన్ 15 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, బహుళ నమోదులు, ఆచూకీ లభించని వారు తదితర కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా 44,89,512 మంది ఓటర్ల వివరాలను గుర్తించి, జూలై 31న ముసాయిదా జాబితాను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.అనంతరం నోటీసుల ప్రక్రియలో మరో 1,73,071 మంది అర్హులు కాదని గుర్తించడంతో మొత్తం 46,62,583 పేర్లు తొలగింపు పరిశీలనలోకి వచ్చినట్లు తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లాలో 9,524 మంది అనర్హులుగా గుర్తించగా, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, బహుళ నమోదుల కింద 2,44,919 మంది ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలిస్తున్నట్లు చెప్పారు.పొరపాటున అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయినట్లయితే ఫారం6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ధ్రువీకరణ అనంతరం నిరంతర నవీకరణలో పేరు తిరిగి చేర్చేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రాష్ట్ర తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 16న ప్రచురించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసి అర్హత పొందిన వారు కూడా ఫారం6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

మానసిక ఒత్తిడిని ముందుగానే గుర్తించే 'కాగ్నిపైజ్'



తిరుపతి మన జనప్రగతి అక్టోబర్ 08:- ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఏకాగ్రత లోపం వంటి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు మెడికల్ ఏఐ పరిశోధకుడు కిషోర్ కుమార్ కొర్చిపాటి రూపొందించిన 'కాగ్నిపైజ్ ' డిజిటల్ పరిశోధనా వేదిక ప్రయోగాత్మకంగా కొనసాగుతోంది.సుమారు 20 సెకన్ల ఏకాగ్రత, రిథమ్ వ్యాయామం ద్వారా సమయపాలన, స్థిరత్వం, సమన్వయం వంటి అంశాలను పరిశీలించి ప్రయోగాత్మకంగా 'అటెన్షన్ ఇండెక్స్' రూపొందిస్తారు. అయితే ఇది వైద్య నిర్ధారణ లేదా క్లినికల్‌గా ధ్రువీకరించిన కొలమానం కాదని పరిశోధకుడు స్పష్టం చేశారు.శ్వాసాభ్యాసం, గ్రౌండింగ్, కదలికలు వంటి కార్యకలాపాలతో వినియోగదారులకు విరామం కల్పించడంతో పాటు, తమ ఏకాగ్రత, అలవాట్లను పరిశీలించుకునేలా 'ప్యాటర్న్ ఇన్‌సైట్స్', 'సెషన్ హిస్టరీ', వ్యక్తిగత బేస్‌లైన్స్ వంటి సదుపాయాలను అందిస్తున్నారు.ఇప్పటివరకు విద్యార్థులు, వైద్యులు, వృత్తి నిపుణులు తదితరులతో నిర్వహించిన పరీక్షల్లో ల600కు పైగా పరిశీలనలు, స్పందనలులి సేకరించినట్లు కిషోర్ కుమార్ తెలిపారు. మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలను తగ్గించి, సహజమైన చర్చకు అవకాశం కల్పించడమే కాగ్నిపైజ్ లక్ష్యమని పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



బొమ్మనహల్ మన జనప్రగతి అక్టోబర్ 08:-మండల పరిధిలో మైలాపురం గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన నిర్వహించారు,ముఖ్యంగా జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను గుర్తించి, వైద్యుల సూచన మేరకు మందులు వాడుకోవాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు, ప్రస్తుత వాతావరణంలో మార్పులు,అడపాదడపా వర్షాల కారణంగా వైరల్,ఫ్లూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు,దోమల వృద్ధిని అరికట్టేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటి నిల్వ పాత్రలపై మూతలు ఉంచుకోవాలని సూచించారు. రాత్రివేళ దోమతెరలు వినియోగించడంతో పాటు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని ప్రజలకు వివరించారు,ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, ఆశా కార్యకర్త గిరిజతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



కడప,టౌన్ మన జనప్రగతి అక్టోబర్ 08:- అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవాలను భక్తి భావం, పర్యాటక వైభవాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని డిఆర్వో కె. మల్లికార్జునుడు అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఉరుసు మహోత్సవ ఏర్పాట్లపై డిఆర్వో అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఏఎస్పీ ప్రకాశ్ బాబు, కడప ఆర్డీవో మురళి, నగర కమిషనర్ భవానీ ప్రసాద్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి హిదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ, కడప జిల్లా ఖ్యాతిని దేశ, విదేశాల్లో చాటేలా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీసు శాఖ పటిష్ట భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.ఏఎస్పీ ప్రకాశ్ బాబు మాట్లాడుతూ, లిఅక్టోబర్ 25, 26 తేదీల్లో జరిగే గంధం, ఉరుసు ప్రధాన కార్యక్రమాలకు లక్షలాది మంది భక్తులు, వీఐపీలు హాజరయ్యే అవకాశం ఉన్నందునలి ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు రూట్ మ్యాపింగ్ చేసి సిబ్బందికి విధులు కేటాయిస్తున్నామన్నారు. లిఉరును కార్యక్రమాలు అక్టోబర్ 24 నుంచి 29 వరకులి కొనసాగనున్నాయి. 25న గంధం ఊరేగింపు, 26న ఉరుసు మహోత్సవం, 27న ఉర్దూ కవి సమ్మేళనం, 28న ఖవాలీ, ఖురాన్ పఠనం, 29న పీఠాధిపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించను న్నారు. సమావేశంలో దర్గా మేనేజర్ మహ్మద్ అలీఖాన్, వివిధ శాఖల అధికారులు, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, దర్గా మత పెద్దలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

సోలార్ పనుల కోసం సరఫరా నిలిపివేత

రైతులు,వినియోగదారులు సహకరించాలి

వేముల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు

వేముల మన జనప్రగతి అక్టోబర్ 08:-నల్లచెరువుపల్లె 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 33/11 కేవీ ఫీడర్లలో సోలార్ పనులు చేపడుతున్న నేపథ్యంలో నేడు (శుక్రవారం) పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనుందని వేముల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు.ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన ద్వారా వివరాలు వెల్లడిస్తూ...నేడు ఒక్కరోజు తెల్లవారుజామున 4.30 గంటల నుంచి ఉదయం 9.30 గంటల వరకు వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు.అనంతరం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. గొల్లలగూడూరు, పెర్నపాడు, కొత్తపల్లి, వేముల,భూమయ్యగారిపల్లె,రాచకుంటపల్లె,పెద్దజూటూరు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.రైతులు వ్యవసాయ పనులను దృష్టిలో ఉంచుకుని ఉదయం అందుబాటులో ఉండే విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సోలార్ పనుల కారణంగా తాత్కాలికంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నందున రైతులు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు. పనులు పూర్తయ్యే వరకు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చొరవతో రూ.50 కోట్ల విలువైన ప్రజల ఆస్తులకు పరిష్కారం



వేంపల్లె మన జనప్రగతి అక్టోబర్ 08:-స్థానిక వృషభలేశ్వర దేవస్థానానికి చెందిన భూములకు సంబంధించి గత రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చొరవతో పరిష్కారం లభించింది. సుమారు 167 మంది బాధితులకు చెందిన రూ.50 కోట్ల విలువైన ఆస్తులకు రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం కానుంది. నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వృషభలేశ్వర దేవస్థానానికి భూములను 1999లో అప్పటి దేవస్థాన అధికారులు ఒక్కో ప్లాట్ ను పది మూరల చొప్పున 167 ప్లాట్లుగా విభజించి బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో పాల్గొన్న 167 మందికి ప్లాట్లను అప్పగించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల సర్వే నంబర్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే క్రమంలో దేవస్థాన అధికారుల పొరపాటు కారణంగా ఈ ప్లాట్లు కూడా బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్లాయి.దీంతో ఈ ప్లాట్ల యజమానులు గత రెండేళ్లుగా తమ ఆస్తులను విక్రయించుకోవడం, కొనుగోలు చేయడం, రిజిస్ట్రేషన్లు చేసుకోవడం సాధ్యంకాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వేంపల్లిలో నివసిస్తున్న అర్య వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర కుటుంబాలు ఈ సమస్యతో ఇబ్బందులు పడ్డారు.ఈ సమస్యపై బాధితులు నెల రోజుల క్రితం పులివెందులలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. బాధితులు సమర్పించిన పత్రాలను ఎమ్మెల్సీ క్షుణ్ణంగా పరిశీలించి, ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.అందులో భాగంగా విజయవాడలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ను ఎమ్మెల్సీ స్వయంగాకలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దేవాదాయ శాఖ అధికారుల పొరపాటు కారణంగా 167 మంది బాధితులు రెండేళ్లుగా రిజిస్ట్రేషన్లు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కమిషనర్‌కు వివరించారు.బాధితుల సమస్యను పరిశీలించిన కమిషనర్ వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీకి హామీ ఇచ్చారు. అనంతరం బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న సంబంధిత ప్లాట్లను రిలీవ్ చేయాలని కడప జిల్లా రిజిస్ట్రార్‌కు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, తమ సమస్య పరిష్కారానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చొరవ తీసుకుని, రాష్ట్ర దేవాదాయ కమిషనర్ నుంచి ఆదేశాలు వచ్చేలా కృషి చేసినందుకు ఆయనకు ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలుపుతున్నామని హర్షం వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా, రాష్ట్ర దేవాదాయ కమిషనర్ నుంచి జారీ అయిన ఆదేశాలు ఇప్పటికే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరాయి. జిల్లా రిజిస్ట్రార్‌గా ఉన్న అధికారి వారం రోజుల క్రితం పదవీ విరమణ చేయడంతో, త్వరలో బాధ్యతలు స్వీకరించనున్న కొత్త జిల్లా రిజిస్ట్రార్ ఈ ఆదేశాలను అమలు చేసి సంబంధిత 167 ప్లాట్లను బ్లాక్‌లిస్ట్ నుంచి విముక్తి కల్పించనున్నట్లు బాధితులు తెలిపారు.ఎమ్మెల్సీ చొరవతో కేవలం నెలరోజుల వ్యవధిలోనే రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది

ఐడీ కార్డులతో కార్యకర్తలకు గుర్తింపు

రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపు

వేముల మన జనప్రగతి అక్టోబర్ 08:-పార్టీలో వున్న ప్రతి కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని,కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ మరిచిపోదని,కార్యకర్తలే పార్టీకి వెన్నెముకని ఆ పార్టీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి పేర్కొన్నారు. వేముల మండలంలోని పెద్దజూటూరు, సిద్ధంరెడ్డిపల్లి, కుప్పగుట్టపల్లి, ఎద్దులయేని గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు గురువారం సాయంత్రం పెద్దజూటూరు గ్రామంలో ఐడీ కార్డులను పంపిణీ చేశారు. నాగెళ్ల సాంబశివరెడ్డి, మాజీ జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి, మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు చల్లా వెంకట నారాయణ,మాజీ ఎంపీటీసీ వనిపెంట రామచంద్రరెడ్డి, వెంకట రామిరెడ్డి, మాజీ సర్పంచ్ రామలక్షుమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు కల్పించడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఐడీ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలను గెలిచి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని, వారి ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని నాయకులు కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగెళ్ల మహేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, వై. లక్ష్మిరెడ్డి, సాంబశివరెడ్డి, విజయభాస్కర్ శివారెడ్డి, కె. రవిశంకర్‌రెడ్డి, నారాయణస్వామి, యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్‌కుమార్, పీబీవీ భాస్కర్‌రెడ్డి, ప్రేమసాగర్‌తో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అరటి రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం
ఇవ్వాలి: మాజీ ఎంపీ తులసి రెడ్డి

వేంపల్లె మన జనప్రగతి అక్టోబర్ 08:-అకాల వర్షాలతో, వడగండ్ల వానతో పూర్తి స్థాయిలో దెబ్బతిన్న అరటి తోటలకు సంబంధించి రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం ఇవ్వాలని మాజీ ఎంపీ రాష్ట్ర కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోరారు. మండలం లోని టీ. వెలమవారిపల్లెలో ఇటీవల కురిసిన వడగండ్ల వాన, పెనుగాలులకు దెబ్బతిన్న అరటి తోటలను గురువారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తాళ్లపల్లి,నందిపల్లి, కుప్పాలపల్లి,టి వెలవారి పల్లి,బక్కన్న గారి పల్లి గ్రామాలలో పెనుగాలుల వల్ల దాదాపు 400 ఎకరాలలో 200 మంది రైతులకు సంబంధించిన తోటలు నేలమట్టమై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.అటు ప్రకృతి వైపరీత్యాలు,ఇటు ప్రభుత్వ వైఫల్యాలు రైతుకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు.పెరిగిన కూళ్ల రేట్లు, పెరిగిన ఎరువుల ధరలు, క్రిమిసంహారక ధరలు వీటివల్ల పెట్టుబడి ఖర్చు విపరీతంగా పెరిగిందన్నారు.దాదాపు ఎకరాకు రూ 2 లక్షలు ఖర్చుపెట్టడం జరిగిందని,ఈ పరిస్థితుల్లో వడగండ్ల వాన, పెను గాలుల ఉన్న అరటి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని వ్యవసాయ రుణాలు మాఫీ



చేసి రైతును ఆదుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.వ్యవసాయం గిట్టుబాటు గాక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారు.అప్పు తెచ్చే మార్గం కానరాక ఆత్మాభిమానంతో కొందరు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు .రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉందని, రైతులను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించాలంటే వ్యవసాయ రుణాల మాఫీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వంరూ 2 లక్షల రూపాయల వరకు, మహారాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశాయని తెలిపారు.సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకురూ 75 వేల వరకు తమిళనాడు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి కోసం రెండవ విడత భూ సమీకరణలో భూములు ఇచ్చిన ఏడు గ్రామాల రైతులకు ఒక్కొక్క కుటుంబానికి రూ 1.50 లక్షలు మాఫీ చేసిందని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ రూ 1.50 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు, బద్రీనాథ్, రాఘవయ్య,శేఖర్, అల్లూరు రామాంజనేయరెడ్డి,సింగం రామాంజనేయరెడ్డి , బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై
ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం



వేముల మన జనప్రగతి అక్టోబర్ 08:- మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటీఐ కళాశాల సమీపంలో ప్రత్యేక బస్‌స్టాపింగ్ తో పాటు బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి గారు పులివెందుల ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేముల మండల కేంద్రానికి సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాలల్లో వందలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో కళాశాలలకు వచ్చే విద్యార్థులు ప్రత్యేక బస్‌స్టాప్ లేకపోవడంతో మండల కేంద్రంలోనే దిగి, అక్కడి నుంచి సుమారు కిలోమీటరు దూరం నడిచి కళాశాలలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు.దీంతో ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండ, వర్షం సమయంలో వారి అవస్థలు మరింత పెరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కళాశాలల సమీపంలో ప్రత్యేక బస్‌స్టాప్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రయాణికులు, విద్యార్థులు వేచి ఉండేందుకు బస్‌షెల్టర్ నిర్మించాలని కోరారు.ఆర్టీసీ అధికారులు సమస్యను పరిశీలించి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కళాశాలల సమీపంలో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక బస్‌స్టాప్ ఏర్పాటు చేసి బస్‌షెల్టర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పార్థసారథి రెడ్డి గారు కోరారు.


రోడ్లపై మురుగు.. ఇదేం దుస్థితి?

- మండల కేంద్రంలోనే పారిశుధ్య సమస్య తిష్ట.. తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి

తొండూరు, అక్టోబర్ 8 (మన జనప్రగతి):మండల కేంద్రం తొండూరులో పారిశుధ్య సమస్య తీవ్రంగా మారింది. పలు వీధుల్లో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రవహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉన్న వీధుల్లోనే ఈ పరిస్థితి నెలకొనడంతో పాదచారులు, వాహనదారులకు రాకపోకలు కష్టంగా మారాయి.డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. దీంతో రోడ్లపై రోజుల తరబడి నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు, ఈగలు పెరిగే అవకాశం ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**శాశ్వత**



పరిష్కారం ఏదీ?మండల కేంద్రంలోనే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లేకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త కాలువలు నిర్మించి, ఉన్న కాలువలను ఎప్పటికప్పుడు



శుభ్రం చేయాలని కోరుతున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్లపై నిలిచిన మురుగునీటిని తొలగించడంతో పాటు కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్
బిల్లులను సత్వరం చెల్లించండి

- పీ.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య



వేంపల్లె మన జనప్రగతి అక్టోబర్ 08:-దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ రీఎంబర్స్మెంట్ బిల్లులను త్వరితగతిన చెల్లించాలని పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య ఎన్టీఆర్ వైద్య సేవ రాష్ట్ర అడిషనల్ సీఈవో భవానీ శంకర్ ను కోరారు.గురువారం ఆయన గుంటూరు జిల్లా మంగళగిరి లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి వెళ్లి అడిషనల్ సీఈఓ ను కలిసి రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల విషయమై చర్చించి ఆ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంలో బిల్లుల పరిశీలన, ఆమోద ప్రక్రియలో సాంకేతిక కారణాల వల్ల జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కృష్ణయ్య కోరారు . ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన నగదు రహిత వైద్యం సజావుగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు అడిషనల్ సీఈవో సానుకూలంగా స్పందిస్తూ.. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఆదోనిలో న్యాయవాదుల మధ్య ఘర్షణ

టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే
ఇరువర్గాల బాహాబాహీ
పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఉద్రిక్తత

ఆదోని మన జనప్రగతి అక్టోబర్ 08:-కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో న్యాయవాదుల మధ్య తలెత్తిన వివాదం గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఇరువర్గాల న్యాయవాదులు పరస్పరం వాగ్వాదానికి దిగి, అనంతరం తోపులాట, దాడులకు పాల్పడటంతో కొద్దిసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది.స్థానికుల వివరాల మేరకు.. బుధవారం ఓ కేసు విషయమై న్యాయవాది వై.ఎం. మల్లికార్జునపై గుడిగంపల్లి గ్రామానికి చెందిన రాజా గౌడ్, శివన్న గౌడ్ దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయన టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కేసు నమోదు విషయంలో తగిన స్పందన లేదని ఆరోపిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ నేపథ్యంలో గురువారం ఆదోనిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీని కలిసేందుకు ఇరువర్గాలకు చెందిన న్యాయవాదులు టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ నేత పురుషోత్తం రెడ్డి కూడా ఏఎస్పీని కలిసి తమ ఫిర్యాదులను అందజేశారు. ఏఎస్పీ కర్నూలుకు బయలుదేరిన కొద్దిసేపటి తర్వాత వై.ఎం. మల్లికార్జున స్టేషన్‌కు చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.వాగ్వాదం కాస్తా తీవ్రరూపం దాల్చడంతో స్టేషన్ లోపల, బయట ఇరువర్గాల మధ్య తోపులాట, పరస్పర దాడులు జరిగినట్లు సమాచారం.







పురుషోత్తం రెడ్డి, ఆయన వర్గీయులు మల్లికార్జునపై దాడికి పాల్పడ్డారని ఒక వర్గం ఆరోపించగా, మల్లికార్జున కుటుంబ సభ్యులు, ఆయన తరఫు న్యాయవాదులు పురుషోత్తం రెడ్డిపై దాడికి పాల్పడ్డారని మరో వర్గం ఆరోపించింది.పోలీస్ స్టేషన్ ఆవరణలోనే న్యాయవాదులు బాహాబాహీకి దిగడంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ ఘటనతో కొద్దిసేపు స్టేషన్ పరిసరా ల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

పరిశ్రమకు కొత్త టెక్నాలజీ
సృష్టించే నిపుణులు అవసరం



హైదరాబాద్ మన జనప్రగతి అక్టోబర్ 08:- మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఇన్ఫర్మాటిక్స్ డీన్ ప్రొఫెసర్ పి.వి. సుధ సూచించారు.నారాయణగూడలోని తాజ్ మహల్ హోటల్‌లో అవంతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆరంభ్-2026' ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్‌జీపీటీ, క్లౌడ్ వంటి ఆధునిక టెక్నాలజీలను అసైన్‌మెంట్లకే పరిమితం చేయకుండా పరిశోధన, కోడింగ్ నైపుణ్యాల పెంపునకు వినియోగించాలని సూచించారు.పరిశ్రమకు టెక్నాలజీని ఉపయోగించేవారితో పాటు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సృష్టించే నిపుణులు అవసరమని అన్నారు. మార్కుల కంటే సబ్జెక్ట్‌పై పట్టు ఉద్యోగ అవకాశాలకు కీలకమని పేర్కొన్నారు.కళాశాల చైర్మన్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ 1992లో 9 మంది విద్యార్థులతో ప్రారంభమైన సంస్థలు ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో 20 కళాశాలల ద్వారా 20 వేల మంది విద్యార్థులకు విద్య అందిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యాసంస్థలను యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు.కార్యక్రమంలో ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు



కడప టౌన్, అక్టోబర్ 8 (మన జనప్రగతి): స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.అమరావతి నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఎన్నికలకు అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లను దశలవారీగా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన అదనపు సిబ్బందిని సమకూర్చుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174